# హరిణి

## గుంటూరు శేషేంద్రశర్మ (20-10-1927 - 30-5-2007)

శేషేంద్ర నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు గ్రామంలో జన్మించారు. 1951లో షానామా స్వేచ్ఛానువాదం సోరాబుతో కవితా వ్యవసాయాన్ని ప్రారంభించి, ఋతుఘోష, మండే సూర్యుడు యిత్యాది 40 గ్రంథాలను వెలువరించారు. కాళిదాసు కావ్యాలను ఆంగ్లంలోకి అనువదించారు. బహుభాషావేత్త. శేషేంద్ర నిలువెత్తు కవి. ఆయన నిలువెల్లా కవి. ఆయన కథలు రాశారని, చాలా గొప్పగా రాశారని చాలా మందికి తెలియదు. ఆయన కథల్లో కూడా కమ్మని కవిత్వం వుంటుంది. కళింగాంధ్ర తండ్రి మమతానురాగాలకు పెట్టింది పేరు. ఆ నేపథ్యాన్ని ఆకళింపు చేసుకుని, చీపురుపల్లి వేదికగా రాసిన కథ యిది. రచనా కాలం 1958 ప్రాంతం.

పూల మొక్కలకు నీరుపోసి పెంచి పూలు పూయించి ఆ పూలు రంగురంగుల చిరునవ్వులు చిందుతుంటే చూచి ఆనందించేవేళ మరొకరు ఆ పూలను కోసుకొని పోతే హతాశుడయ్యే తోటమాలి ఒకవంక–

అట్లా కోసుకుపోయినవాడు, గుండెల్లో భావంకంటే కండల్లో భావం చొప్పున ఆ పూలను అనుభవిస్తుంటే వాడి చేతులో నలిగే ఆ అసహాయ కుసుమాలు వేరొక వంక–

ఈ రెండూ, ఎప్పుడూ కలవని రైలుపట్టాల్లా, నిరంతరంగా సాగిపోవడమే సంసారమేమో భారతీయ ధర్మం ఈ బాధ భరించమని బోధిస్తుందేగానీ ఆ రెండింటికీ సమన్వయం ఏమిటో చెప్పదు.

కొత్త కాపురం – తండ్రి కూతుర్ని తీసుకెళ్ళు తున్నాడు దిగబెట్టి రావడానికి.

చీపురుపల్లి వరకూ తండ్రీ, హరిణి బస్సులో ప్రయాణం చేశారు. అంతదూరమూ హరిణ ప్రక్కనే కూర్చున్న తండ్రి ఏమీ మాట్లాడలేదు. ఏదో ఆలోచనల్లో నిమగ్నుడై ఉన్నాడు. సాయంకాలం అయింది. రోడ్డులో బస్సు ఆగింది. తండ్రి కూతురూ దిగారు. బస్సు వెళ్ళిపోయింది. ధూళి మేఘాలు రేపుకుంటూ – తండ్రి చుట్టూరా చూచాడు. భూమ్యాకాశాలు విశాలంగా కనుపించాయి. అంతా నీలంగా నిర్మలంగా ఉంది. దూరాన కొండలు, కొండలకు యివతల చేలల్లో దున్నుకుంటున్నారు. తండ్రికి జగత్తు నూతన చిత్రంగా కనిపించింది–

"ఏమ్మా వెడదామా?"

"ఎంత దూరం నాన్నా?"

"రెండు మైళ్ళమ్మా. ఈ కొండ మలుపు తిరిగితే ఊరు కనపడుతూ ఉంటుంది."

హరిణ సంచి తీసుకుంది, తండ్రి చిన్న పెట్టె తీసుకున్నాడు. కొండప్రక్క పుంతలో నడక సాగించారు. కొండ పచ్చటి చెట్లతో పొదలతో సాంద్రంగా ఉంది. కొండ సానువుల మీద ధేనువులు తెల్ల బిందువుల్లా సంచరిస్తున్నాయి. కొండ శిరస్సు నీలాకాశంలో అందంగా గోచరిస్తూ ఉంది. అది చూస్తూ నడిచాడు తండ్రి. చాలుగా తెల్లటి కొంగలు ఎక్కడికో వెళ్ళ తున్నాయి. తండ్రికి చిన్ననాటి విషయాలు జ్ఞప్తికి వచ్చాయి. వాళ్ళ నాయనమ్మ పెంచింది ఆయన్ను. ఆవిడ వేపచెట్టు క్రింద మంచం మీద కూర్చుని కథలు చెపుతూ ఉంటే ఆయన పడుకొని నీలాకాశంలో ఎగిరే

## ఆణిముత్యాలు

గరుత్మంతుడ్ని చూస్తూ వింటూ ఉండేవాడు అక్కడ్నించి, ఆయన చదువుకుంటున్న రోజులు, పెళ్ళి అవడం, తర్వాత హరిణ పుట్టడం, తాను ఒంటరిగా పెద్ద చదువు కోసం విశాఖపట్నం వెళ్ళడం – ఇట్లా ఒకటి వెంబడి ఒకటి చిరకాల స్మృతులు తీసుకొని వచ్చాయి. పాపం హరిణ అంటే ఆయనకు పంచప్రాణాలు; రెండేళ్ళ పిల్ల కుచ్చిళ్ళు కదిలే పరికిణీ, జాకెట్లతో ఒక మల్లెపువ్వులా ముద్దుపలుకులు పలుకుతూ ఉంటే ఆయన ఎంతో మైమరచి పోయేవాడు. విశాఖలో చదువుకుంటూ న్నప్పుడు తన గది వాకిట మెట్లమీద కూర్చుని

ఆలోచిస్తూ ఉంటే, స్మృతి పథంలో హరిణ కుచ్చెళ్ళ పరికిణీ గోచరించేవి. వెన్నెల రాత్రుల్లో ఆ ప్రాకృతిక ప్రేమ శరీర కండరాలను పెనవేసుకుని మనస్సును నమిలివేసేది.

రావమ్మ రావమ్మ నా చిట్టి తల్లీ
రావమ్మ నా పొట్టి తల్లీ –

---

ఆకసం మనమధ్య ఆవులించిందమ్మ
భూదేవి మనకున్న పొందు బాపిందమ్మ

---

కాలమేఘంలేని నీలిబాటల వెంట
చిరుగాలి గుట్టలు చెరచెరా లాగేటి
తెలిమబ్బు తేరెక్కి తేలిరావే తల్లి –

---

తారలన్నీ ఏరి దండగా గ్రుచ్చాను
పండు వెన్నెల జిలుగు పరికిణీ తెచ్చాను
నా ప్రేమ వెల్లువల నాపలేకున్నాను.
రావమ్మ నా చిట్టి తల్లీ –

అంటూ వెన్నెలా, చెట్లూ, జగత్తూ అంతా కరిగి నీరైపోయే లాగ సాంద్ర కంఠస్వరంతో పాడేవాడు.

---

"అమ్మా ఆ పాట నీకు జ్ఞాపకం ఉందా?"

"ఏది నాన్నా?"

"రావమ్మ రావమ్మ – "

"ఏమిటినాన్నా నీవేదో నీలో ఆలోచించుకుంటూ బాధపడుతూ నడుస్తున్నట్టున్నావు. నాకు భయంగా ఉంది."

"ఎందుకమ్మా!" ఒక నిమిషం నడిచారు.

"ఏం చేయను తల్లీ కడుపు తీపి, ఇంతకాలం పెంచి పెద్దదాన్ని చేసి ఈనాడు మరొకరికి అర్పిస్తున్నాను. ఆ బాధ తల్లిదండ్రులకే తెలుస్తుంది తల్లీ. ఈనాటి నుంచీ మాదానివి కాదుగదా– ఆ భావం మనస్సులో తోచినప్పుడల్లా గుండెల్లో ముల్లు గ్రుచ్చుకున్నట్లుగా ఉంటుంది. మా నాయనమ్మ అంటుండేది, నీకు తెలీదు నీవు బాగా చిన్నదానివి; "ఎందుకురా అంత మురిసిపోతావు? ఎప్పటికైనా మరొకరి చేతుల్లో పెట్టవలసిందేగా?" అని –

"అదేమిటినాన్నా, యిప్పుడు మాత్రం నీదాన్ని కాకుండా పోతానా?" అంటూ హరిణ కంటనీరు పెట్టింది.

"అవును తల్లీ ఎందుకు కాకుండా పోతావు. ఎప్పటికీ నీవు నా చిట్టి తల్లివే," అంటూ వెనక్కి తిరిగి హరిణ తల మృదువుగా నిమిరాడు; హరిణ కన్నీరు చూచి, "ఏమిటి తల్లీ! నేనెంత మూర్ఖుడ్ని. పసిపిల్ల వాడ్నయి పోయాను. నీవెప్పుడూ నా కూతురివే నన్న సంగతి మరచిపోయాను. ఎవ్వరూ దాన్ని భగ్నం చేయలేరు, దాన్ని భగ్నం చేయలేరు. నీ వెక్కడుంటే ఏం, నీవు చల్లగా ఉంటావు తల్లీ" అదుగో ఆ కొండ వాగు చూచావా? ఎంత అందంగా స్వచ్ఛందంగా పరిగెడ్తూ ఉందో మొగలి పొదల్లోనుంచి ఆ వాగు ఈ కొండకు ముద్దుకూతురు లా ఉంది."

వాగు నడుమ ఇసుకలో కళ్ళు మూసుకొని ఒక కొంగ నిల్చోనుంది. "పువ్వులు విరిసినట్లున్నాయి వాసనలు గుబాళిస్తున్నాయి. ఒక్క మొగలి మొగ్గ కోసుకొని వస్తా"నంటూ జేబులో చాకు తీశాడు.

"వద్దు నాన్నా పాములుంటాయేమో వద్దు. అస్తమానం అవుతూ ఉంది, వెడదాం పదండి."

"ఉండమ్మా" – తండ్రి గబగబా పంచ ఎత్తి పట్టుకొని వాగులో నడిచివెళ్ళి మొగలి పొదలు చేరాడు. మొగ్గకోసం వెదుకుతున్నాడు. సంధ్యారాగం సెలయేటి తరగల్లో తురగలిస్తూ ఉంది; పలచని మబ్బు చారలకు పారాణి పూస్తూ ఉంది. తూర్పున పూర్ణిమా చంద్రుడు కనుపిస్తున్నాడు. చెట్లలో, పొదల్లో చీకట్లు అవతరిస్తున్నాయి. పుంతలో తంగేడు పూలు వికసించి మిలమిల్లాడుతున్నాయి. ఆయన మొగ్గ తీసుకొని వచ్చాడు. హరిణ మురిసే నవ్వుతో మొగ్గ తీసుకొని సంచిలో ఉంచుకుంది. మెల్లగా నక్షత్ర బాలలు ఒకదాని వెంబడి ఒకటి ఆకాశంలోకి చేరాయి. కిలకిలా

## నవ్వు

వెన్నెలతో పోల్చినా
మల్లెలతో ఉపశమించినా
అమృతం వర్షిస్తున్నదన్నా...
నవ్వు నవ్వే!
ముఖం ఎలాంటిదైనా...
నవ్వు దాన్ని / సుందరం చేస్తుంది!
అహంకారాన్ని పగులగొట్టు...
హాయిగా నవ్వడానికదే తొలిమెట్టు!
పెదవులు మాధ్యమమే...
హృదయమే నవ్వులకు మూలం!!

–దాస్యం సేనాధిపతి

## వర్షతాండవం

మెరుపుపై మెరుపు / ఉరుముపై ఉరుము
కరువు పోగొట్టగా / చెరువు జైకొట్టగా
వచ్చే వచ్చే వాన
మెచ్చే మెచ్చే కోన
వాగాయె ఒక చోట / వరదాయె ఒక చోట
పసివాడి పడవల / పచ్చని కప్పల
కోలాహలాలకు / కోలాట ఆటలకు
మబ్బులే దిగివచ్చే
మట్టికే తడివచ్చే
గింజ గింజకు మొలక / కొమ్మ కొమ్మకు చిలక
అలక వీడెను కాపు / కోట్ల నాట్లు రేపు
మూల నాగలి లేదు / నాగలే మూలము
నాగలే కాలము / నాగల్ల నడకలకు
కరువులే పరుగులు
మబ్బుల్లో సూర్యుడు / మబ్బుల్లో చంద్రుడు
ఏడు రోజుల వాన / వాన దేవుడి మేన
చూరు అంచుల్లోన / జారు సంగీతము
వాన నానిన పడుచు
ప్రియుడి కంటికి మెరుపు
రండి మబ్బుల్లారా తెండి / వెండి జలపాతాలు
మొండి ఎడారులను / పిండి ఆరేయండి
వాన రాకడ మనకు / బతుకు పోకడ మనకు
భూమి ఆకాశాలు / ఒక్కటైనప్పుడు
భూమి నిండా పంట / నింగి సింగిడి పంట
ఏది ఏది మేలు
వర్షకాలమే మేలు
వర్షకాలమే ఏలు
ప్రతి ధల్లు ధల్లుకు
కరువు చిత్రము మలుగు
బ్లాకు వ్యాపారి ములుగు
వాన నీ చిరునామ
భూమి అని మరువకు
గోదారి ఉరకాలి
కృష్ణమ్మ కులకాలి
తాండవ వర్షం
గుండెలో హర్షం

-కందాళై రాఘవాచార్య

నవ్వులొలికిస్తున్నాయి.

ఆ రాత్రి జగత్తంతా పండు వెన్నెల వెల్లి విరిసింది. హరిణ జడలో పెట్టుకున్న మొగలి రేకుల పరిమళం నాలుగు దిక్కులా వ్యాపించింది; ఇంటికి నూతన కాంతి గుస్తరించింది. భర్త హృదయాన్ని మధురానురాగ భరితం చేసింది. తెల్లవారి తండ్రి వెళ్ళిపోయాడు.

---

భర్తకు పాతికేండ్లు కూడా నిండలేదు. జీవితంలో విరిసీ విరియని మొగ్గ; హరిణా అంతే. అన్యోన్యంగా అనుభవం లేని సంసారయాత్ర గడుపుతున్నారు. ఒకనాడు భర్త బడినుంచి వచ్చేసరికి హరిణ వంటపని పూర్తిచేసుకొని వెనక ఉన్న వాగుకు వెళ్ళి బిందెతో నీళ్ళు తెచ్చింది. భర్త వచ్చాడు. భోజనం పెడుతూ, "ఏమండీ మనకీ యిల్లు బాగాలేదు. మరో యిల్లు చూడరాదూ" అంది.

"అదేమిటి హరిణా! ఇంత చక్కగా ఉంటే బాగా లేదంటావు. పైగా యింటివారు మనవాళ్ళు కూడాను. ఇంకో మంచి యింటికి వెళ్ళవచ్చుగానీ యింత మంచి పొరుగెక్కడ దొరుకుతుంది. అసలు కారణం ఏమిటి?"

"మీకేమండి మగవారు. ఎన్నైనా చెపుతారు. నేనొక్కతెనే యింట్లో ఉండాలి. నాకు భయంగా ఉంది బాబూ."

"భయమేమిటి? చిత్రంగా ఉంది - ఊళ్ళో, మనవాళ్ళ యింట్లో నీకు భయమైతే - నీ కింతకంటే మంచి యిల్లు నేనెక్కడ తీసుకురాను?" అంటూ భోజనం ముగించి చేతులు కడుక్కున్నాడు. హరిణ మళ్ళీ ఆ ప్రస్తావన తేలేదు.

---

రెండు మాసాలు గడిచాయి. విరామం లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఇంటి ప్రక్క వాగు, గట్లు తెంచుకొని ప్రవహిస్తూ ఉంది. భర్త జోరు వానలో తడుస్తూ బడినుంచి వచ్చాడు; కడుపులో దహించుకొని పోతూ ఉంది. ఇంటి తలుపు వేసి ఉంటే ఒకటి రెండు సార్లు తలుపు కొట్టాడు. బహుశా స్నానం చేస్తూ ఉందేమోనని బయట అరుగు మీద కూర్చున్నాడు. అరుగుమీద ఒక కాగితం పడి ఉంటే ఏమిటా అని తీసుకొని చదివాడు.

ప్రియమైన భర్తగారికి,

నేనెన్నిసార్లు చెప్పినా మీరు విన్నారుగాదు. పాపం మీరమాయకులు మీకేం తెలుసు. మీరు మన వాళ్ళనుకుంటున్న యింటివారి పెద్దకొడుకు ఇన

స్పెక్టరు, సెలవు పెట్టి యిక్కడ ఉంటున్నాడు. బహుశా యిదంతా మీకు తెలీదు. అస్తమానమూ బడికెళ్ళడం, వ్రాయడం, చదవడం, యివే తప్ప మరో విషయం పట్టించుకోరు. మొదట నాతో కూర్చొని సరదాగా ఒక గంట సేపన్నా మాట్లాడేవారు. క్రమంగా అదీ మరచిపోయారు. ఎప్పుడూ వ్రాసుకోవడంలోనే మునిగిపోతారు.

మీరు బడికి వెళ్ళిన దగ్గర నుంచీ యింట్లో నేను ఒంటరిగా ఉండేదాన్ని. ఆ ఇనస్పెక్టరు ఆ సమయం చూచి నన్ను బాధిస్తున్నాడు. సరాసరి మన గుమ్మంలోకి వచ్చి నిల్చునేవాడు. మావారు లేరంటే నీవున్నావుగా అనేవాడు. దొడ్లోకి వెళ్ళితే వెంబడించేవాడు. గుమ్మం తలుపు వేసుకుంటే దొడ్డిగోడ దూకి లోపలికి వచ్చాడు ఒకసారి. అరచి అల్లరి చేస్తానని బెదిరిస్తే పారి పోయాడు. ఒకసారి స్నానం చేస్తూ ఉంటే నామీద తాను తింటూ ఉన్న శరగలు చల్లాడు. ఈ హింస పడలేక వాళ్ళ అమ్మతో చెబుదామని చూచాను. కానీ ఏమవుతుందోనని ఊరుకున్నాను. నేనే, నీకీ దుర్బుద్ధి వద్దని హెచ్చరించాను. నీవు లేకుంటే బ్రతుకలేనన్నాడు. భర్తతో చెబుతానని బెదిరించాను. నీ జీవితం నాశనం చేస్తానన్నాడు. నీ చెల్లెల్లాంటిదాన్ని, నా భర్త అమాయ కుడు నన్ను హింసించవద్దని బ్రతిమాలుకొన్నాను. కానీ లాభం లేకపోయింది.

ఇవాళ ప్రొద్దుట మీరు బడికి వెళ్ళిన రెండు క్షణాలకే అతడు మన యింట్లో ప్రత్యక్షమయ్యాడు. నా మీదకు ఒక ఫొటో విసిరివేసి "చూడు, ఇట్లాంటి కాపీలు ఒక అరడజన్ నా దగ్గర ఉన్నాయి; యింకా ఎన్ని డజన్లయినా తీయవచ్చు" అంటూ నిల్చున్నాడు. "ఛీ అవతలకు పో పశువా, నీకు స్త్రీ అంటే యింత అగౌరవమా, నిన్ను నాశనం చేస్తాను నాకు కోపం వచ్చిందంటే- జాగ్రత్త" అన్నాను కోపోద్రేకంతో. కానీ అతడు వికటాట్టహాసం చేస్తూ "మంత్రాలతో చింత కాయలు రాలవే అమ్మాయ్- ముందు ఆ ఫొటో చూడు. అందులో ఎంత అందంగా ఉన్నావో నీవు" అనేసరికి ఆశ్చర్యచకితురాలినై ఫొటో చూచాను. నా గుండెలు ఆగిపోయాయి. ముచ్చెమటలు పోశాయి. ప్రపంచ మంతా తలక్రిందులౌతున్నట్లనిపించింది. నా అవస్థ చూచి మేఘాలు ఉరిమినట్లుగా అతను నవ్వుతూ ఉన్న నవ్వు నా చెవుల్లో ప్రతిధ్వనించింది.

"హరిణ - అబ్బా - ఎంత అందంగా ఉంది నీ పేరు. అంత అందంగానూ ఉన్నావు నీవు, నగ్నంగా

## ఫిట్లు తూట్లు

నూరు కోట్ల జనత
పుష్పక విమానం
నా దేశం బస్సు
నేడు రేపు
రాజకీయం
రాక్షసీయం
కప్పగంతులు
బురద పిచికారీ
నేతల నైజం
అన్ని పార్టీల్లో
అసమ్మతి జ్వాలలు
రెబల్స్
సీటిస్తే సరి
లేకుంటే పార్టీకి
తలాక్
అసమ్మదీయులు / అసమ్మతివాదులూ
మోస్ట్ వెల్‌కమ్
పక్షులు వేరు / పాట కోరస్
పొత్తులు
చెట్టు పేరుతో / కాయల అమ్మకం
కటౌట్లు
అవే లారీలు / అవే జనాలు
స్లోగన్స్ బేనర్స్ వేరు
నోరు తడుపు / నోటు నాటు
ఓటు పండు
వసంతం రాకముందే
కోయిల కూస్తే
ముందస్తు
అకాల రాజకీయ మేఘం
వర్షించినా
ముందస్తే
నేల / నింగిని తాకింది
సామాన్యుడు
హరిలో రంగ హరి
ఏ ఎండకా గొడుగు
పట్టినవాడు
పిడుగు

-బద్ది నాగేశ్వరరావు

## ఆత్మావలోకనం

నిజాయితీ నీడలో పెరిగిన
నీతికి నీరుపోసిన వానికి వందనాలు.
మానవత్వానికి మారాకు తొడించి
లోపల మనిషిని చూసిన వానికి అభినంద
చందనాలు.
రూపాన్ని చూచి రూపాయి విలువల్ని
బేరీజు వేస్తున్న ఆధునిక నాగరిక లోకంలో
ఆత్మ సౌందర్యాన్ని అవలోకించేవారెందరు...!
కాగితాల మడతల్లో కాలాన్ని బందీచేసి
వ్యక్తికీ వ్యక్తిత్వానికి మధ్య
నైరూప్య ద్వేషభావాల్ని చిత్రించి
ఆనందంగా నవ్వుతున్న వారికేమి తెలుసు
ఆత్మల మధ్య అల్లుకున్న అనుబంధ భావనాగతులు.
ఉన్న ఊరిని కాదన్నవాడు
కన్న తల్లిని మరచినవాడు
పార్థివ శరీరుడే...!
మనిషికి కళ్ళుంటే
కుళ్ళుతో నింపుకునేందుకు కాదు
కులాతీత గుణాత్మక రీతులు ప్రసరించేందుకు..!
మనిషి మనసుంటే
మత్సరాగ్ని జ్వాలలతో జ్వలించేందుకు కాదు
ఆర్తజన హృదయతాపాన్ని చల్లార్చేందుకు...!
వర్తమాన ఆవరణలో
భవిష్యత్ భవన నిర్మాణానికి
సుసోపానం వేసినవాడే కార్యదక్షుడు.
సహజీవన ప్రాకార పర్యావరణంలో
ఆత్మీయత హరివిల్లుల రంగులద్ది
జీవన సౌందర్య రాగలహరిని
బతుకు బాటలో పయనింపజేసి
గతి తప్పిన యువతరానికి
జ్ఞానోదయం కలిగించడమే నేటి కర్తవ్యం.

—సి. కామేశ్వరరావు

స్నానం చేస్తుంటే, అదృష్టవంతుడ్ని, చూచే భాగ్యమే కాకుండా మా మేడమీద నుంచి ఫొటో తీసే భాగ్యం కూడ అబ్బింది. స్పెషల్‌గా ఎన్లార్జి చేయించాను. నీ నగ్న సౌందర్యం నా మిత్రుల్ని ఉక్కిరి బిక్కిరి చేసింది. నా ప్రేయసి అని చెప్పేసరికి ఎంతో అసూయ పడ్డారు – ఎందుకు యీ వాయిదాలు హరిణా : ఔనంటావా కాదంటావా, ఏదో తేల్చు; ఇవాళ ఒక్కరోజే గడువిస్తున్నాను. రేపు సమాధానం చెప్పకపోయావంటే ఈ డజను ఫొటోలు ఊళ్ళో పంచిపెడతాను. నీకూ నాకూ సంబంధం లేదంటే మాత్రం ఎవరు నమ్ముతారు? ఆలోచించు నీ బ్రతుకంతా నా గుప్పిట్లో ఉంది. రేపు సమాధానం చెప్పు" అంటూ వెళ్ళి పోయాడు. రావణాసురుడు అంటే ఏదో పుస్తకాల్లో కథే అనుకున్నాను. నిజంగా లోకంలో అట్లాంటి వారుంటారనుకోలేదు.

నే నొప్పుకోకపోతే ఆ ఫొటోలు మీకు చేరుతాయి. అందరికీ చేరుతాయి. నన్నెవ్వరూ నమ్మరు. నాన్న మొహం ఎట్లా చూచేది? ఈ బాధలూ, అవమానాలు భరిస్తూ ఎట్లా బ్రతికేది. ఆడదాని బ్రతుకు అరటాకన్నది యిందుకేనేమో! ఈ అభాగ్యురాలు అందుచేత తన జీవితాన్ని ముగించుకుందామని నిర్ణయించుకుంది. మిమ్మల్ని వదిలిపెట్టి వెళుతున్నాను. క్షమించండి. మరో జన్మలో కలుసుకుందాము – పాపం మానాన్న ఏమైపోతాడో–"

భర్త చేతులు వణికాయి, ఎలక్ట్రిక్ షాక్ కొట్టినట్లు లేచి తలుపు గట్టిగా కొట్టాడు. హరిణా, హరిణా అని అరిచాడు! నీకు భయంలేదు, హరిణా, ఫరవాలేదు హరిణా అంటూ అరచాడు, నాలుగు దిక్కులా మారు మ్రోగేటట్లు, రోదసీ కుహరం బ్రద్దలయ్యేటట్లు పిలిచాడు.

చుట్టుప్రక్కలవారు వచ్చారు. తలుపు బద్దలుకొట్టి తీశారు. అతి దారుణమైన దృశ్యం : మల్లెమొగ్గలాంటి హరిణ మసిబొగ్గు అయి పడి ఉంది నేలమీద. కిరోసిన్ వాసన గుప్పుమంది. ఎంత ఏడిస్తే ఏముంది. అది వట్టి కట్టె. హరిణ మల్లెపువ్వుల్లో, మొగలి రేకుల్లో, పండు వెన్నెల్లో, దశ దిశల్లో ప్రకృతిలో కలిసిపోయింది.

హరిణ నల్లటి నుదుటిమీద తండ్రి తన నుదురు నుంచి "అంత భయపడ్డావెందుకమ్మా" అని విలపించాడు. "నీకేంతెలుసు నాన్నా" అంటూ ప్రతిధ్వనించింది విదూరాకాశంలో ఒక అబల పురాతన అసహాయ కంఠస్వరం. ■